
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## 15 నుండి కామాక్షితాయి శరన్నవరాత్రి ఉత్సవాలు



**బుచ్చి అక్టోబర్ 10 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో ఈనెల 15 నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కలశస్ధాపనతో ప్రారంభం కానున్నాయి. ఆదివారం 15 వ తేది కలశస్ధాపన, 16 వ తేది త్రిపురాంబికదేవి అలంకారం, 17 వ తేది రక్తబీజవద అలంకారం,18 వ తేది మధుకైటభవద అలంకారం, 19 వ తేది రాజరాజేశ్వరీ అలంకారం,20 వ తేది సరస్వతీ అలంకారం, 21 వ తేది శ్రీభండాసుర వధ అలంకారం, 22 వ తేది దుర్గాదేవి అలంకారం, 23 వ తేది శ్రీమహిషాసురమర్ధని అలంకారం, 24వ తేది విజయదశమి అలంకారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నార్రు. శరన్నవరాత్రి ఉత్సవాలలో కామాక్షితాయిని దర్శించుకొని అమ్మవారి కృఫకు పాత్రులు కావాలని జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు కోరారు.ఈనెల 15 నుండి ప్రారంభం కానున్న శరన్నవరాత్రి ఉత్సవాలుప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. దాతల సహకారంతో దేవస్ధానాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆశీస్సులతో ఆలయానికి సంబంధించి పలు అభివృద్ధి కార యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. . శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఆధ్వర్యంలో గంధమహోత్సవానికి అన్ని ఏర్పాట్లు



**అనుమసముద్రంపేట, అక్టోబర్10,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్‌రసూల్ దర్గా 250వ ఉరుసు గంధమహోత్సవానికి సంబంధించి రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ప్రత్యేకాధికారి ఇంతియాజ్ అహ్మద్ ఆదేశాల మేరకు భక్తులకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసినట్లు దర్గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇఒ షేక్ మహ్మద్ హుసేన్ తెలిపారు. ఆయన మంగళవారం దర్గా వక్ఫ్‌బోర్డ్ కార్యాలయంలో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే ఏర్పాట్లు మెరుగ్గా చేశామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మూడు రోజులు నిత్య అన్నదానం భక్తుల షెల్టర్ కొరకు షామియానాలు దర్గా మొదటి, రెండవ ద్వారాల వద్ద తాగునీరు భక్తులకు ప్రశాంతంగా దర్శనం చేసుకునేందుకు బారికేడ్లు, క్యూలో నిలబడ్డ భక్తులకు వాటర్ ప్యాకెట్లు దర్గా సుందరీకరణకు ప్రత్యేక లైటింగ్ తదితర ఏర్పాట్లను చేశామన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు పరిశుద్ధ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వచ్చే భక్తుల కొరకు దర్గాలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే భక్తుల కొరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మరిన్ని మెరుగైన వసతులు కల్పించడానికి తాము తమ అధికారులు సిద్ధంగా ఉన్నా మన్నారు. గంధమహోత్సవానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రశాంతమైన వాతావరణంలో దర్శం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒ-2 షేక్ షరీఫ్, అకౌంటెంట్ ఖాజా హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ బాబీకు ప్రశంసలు



నెల్లూరు క్రైమ్, అక్టోబరు 10, ప్రభాతవార్త నగరంలోని స్టోన్ హౌస్ పేట పోలీసు స్టేషన్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బాబీని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ప్రశంసించారు. నెలవారీ లీల సమీక్షలో భాగంగా టూటౌన్ పరిధిలో నేరాలు అదుపుకు అడ్డుకట్ట వేయడంలో, కేసులో దర్యాప్తులో వేగవంతం చేసి ముద్దాయిలను కటకటాల వెనక్కి నెట్టడంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబీ తన ప్రతిబను చూపెడుతున్నారని అభినందించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబీని పోలీసు స్టేషన్ సిబ్బంది, సహచర మిత్రులు అభినందించారు.

## పీఓఎస్ మెషిన్లను సరఫరా



**నెల్లూరు అర్బన్, అక్టోబరు 10, ప్రభాత వార్త** మంగళవారం నూతన జడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారిణి సుస్మితరెడ్డి ఆధ్వర్యంలో పీఓఎస్ మెషిన్లను సరఫరా కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అన్ని గ్రామ పంచాయతీల్లో డిజిటల్ చెల్లింపులను ఈనెల 15న శ్రీకారం చుట్టగా,దానిలో భాగంగా మంగళవారం ఎస్‌బీఐ వారి సౌజన్యంతో 3000 జనాభా కలిగిన 118 గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి పీఓఎస్ మెషిన్లను సరఫరా చేయడం జరిగింది. ఈ 118 గ్రామ పంచాయతీలలో ఇక నుంచి ఇంటి పన్నులు, పన్నేతరములు మొదలగు అన్ని వసూళ్ల పీఓఎస్ మెషిన్ల ద్వారా వసూళ్ళు నిర్వహించడం జరుగుతుందని మండలాల వారీగా పీఓఎస్ మెషిన్లను వినియోగించి వసూళ్ల చేయుటవలన దుర్వినియోగం వీలులేకుండా చెల్లింపు అయిన వెంటనే సదరు మొత్తం నేరుగా సంబంధిత గ్రామ పంచాయతీల ఖాతాకు జమకాబడుతుందన్నారు. దీని వలన టైమ్ అండ్ మ్యాన్ పవర్ సేవ్ అవుతుందని తెలియజేశారు. పంచాయతీ సెక్రటరీలు ఈవోపీఆర్‌డీలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు గుమ్మలదిబ్బ విద్యార్థుల ఎంపిక



**కోవూరు,అక్టోబర్10 ప్రభాతవార్త :** జిల్లాలోని ఏసీ స్టేడియంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో కోవూరు మండలం గుమ్మలదిబ్బ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి వివిధ పోటీల్లో 30 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై తమ పాఠశాల పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేశారని ప్రధానోపాధ్యాయిని ఇందిరాదేవి తెలిపారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల ఆవరణంలో విద్యార్థుల అబినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతే ఖోఖో అండర్-17 విభాగంలో వై. లక్ష్మీ నరసింహ, టి. కీర్తన, కబడ్డీ అండర్-17 బాలికల విభాగంలో సీహెచ్ శ్రీ వల్లిక, సాఫ్ట్‌బాల్ అండర్-14 విభాగంలో ఎస్‌కే ఇర్ఫాన్, టి. పవన్, ఏ. అశ్రిత, పి. దీక్షా, ఎన్. మహత.. సీనియర్ సాఫ్ట్‌బాల్ అండర్-17 విభాగంలో కె. వైష్ణవి, బేస్‌బాల్ సీనియర్ విభాగంలో వరుణ్, జి. వెంకట రూపేష్, ఎన్. భానుప్రకాష్, ఎస్‌కే షరీఫ్, ఎన్. దీపిక జ్వాలా, కె. వైష్ణవి, జూనియర్ బేస్‌బాల్ విభాగంలో సీహెచ్ చరణ్, ఎస్‌కే ఇర్ఫాన్, టి. పవన్, ఏ. ఆశ్రిత, పి. దక్షా, వై. నాగ మధురిమ, దాక్షాయణి, పి. అపర్ణ, వై. లక్ష్మి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు తొలిసారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడ ం పట్ల విద్యాకమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ అజయ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## కామాక్షితాయి సేవలో జిల్లా అడిషనల్ జడ్జి



**బుచ్చి అక్టోబర్ 10 ప్రభాతవార్త** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి ని జిల్లా అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ నెల్లూరు జిల్లాజడ్జి జె.కాత్యాయని మంగళవారం సాయింత్రం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్బంగా దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు,ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణ, అతిధులను ఆహ్వానించారు.అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు.ఈ సందర్బంగా అతిధుల గోత్రనామాలతో పూజలు చేయించారు. అనంతరం అతిధులను శేష వస్త్రములతో సత్కరించారు.

# ధనవంతులతో సమానంగా వైద్యసేవలు



**వెంకటాచలం,అక్టోబర్10,ప్రభాతవార్త:**కార్పొరేట్ వైద్యానికి ధీటుగ పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలని దృఢసంకల్పంతో జగనన్న ఆరోగ్యసురక్ష వినూత్నకార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టడం ద్వారా ప్రతి పేదవాడికి ఇంటివద్దనే ఆరోగ్య సేవలందించడం చరిత్రలో నిలిచిపోతుందని మంతి కాకాణి గోవర్ధనరెడ్డి పేర్కొన్నారు.మండలపరిదిలోని సర్వేపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం,పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కాకాణి మంగళవారం ప్రారంబోత్సవాలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఏవక్కరుకూడా ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యంవహించకుండ ప్రాదమిక స్థాయిలోనే ఆరోగ్యసమస్యలను ఇంటివద్దకే వెళ్ళి మెరుగైన చికిత్స అందించడమే ఆరోగ్య సురక్ష ప్రధాన ఉద్దేశ్యమన్నారు.ఆరోగ్యశ్రీ పదకాన్ని స్వర్గీయ రాజశేఖరరెడ్డి పేదలగుండెల్లో స్తిరస్తాయిగా నిలిస్తే తండ్రికి తగ్గ తనయుడిగ రెండడుగులు ముందుకేసి ఇంటివద్దకే ఆరోగ్య సేవలను కల్పించడం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.ఆరోగ్యవంతమైన కుటుంబాలు ఆనందంగ వుండాలన్న ఆలోచనతో ఈకార్యక్రమానికి శ్రీకారంచుట్టారన్నారు.దేశ చరిత్రలో ఎక్కడాలేనివిదంగ ప్రజలకు ఏది అవసరమో ఆలోచన చేస్తూ ఇంటి గడపదాటి బయటకు రాకుండ అసాదారణ నిర్ణయాలతో అనేక పదకాలు అమలుచేస్తున్నామన్నారు. ఇంటి పట్టాల పంపిణీ...ఏవక్క కుటుంబంకూడా ఇంటి స్తలం లేకుండ వుండకూడదని అర్హత వున్న ప్రతి కుటుంబానికి నివేశన స్తలం మంజూరుచేసి ఇళ్ళు నిర్మించి ఇచ్చే భాద్యత నాదిఅన్నారు.సర్వేపల్లి గ్రామంలో 603మంది అబ్దిదారులకు ఇంటి పట్టాలను మంత్రి లబ్దిదారులకు అందజేశారు.గతంలో శాసనసభ్యులుగా గ్రామాలకు వెళ్ళినపుడు ఇళ్ళ స్తలాలు కావాలని ధరఖాస్తులు వచ్చేవని ఇపుడు అలాంటి పరిస్తితిలేకుండ రాజకీయాలకు అతీతంగ జగనన్న లేఅవుట్‌ద్వారా ప్రతి వక్కరికి ఇళ్ళ స్తలాలతోపాటు ఇళ్ళు నిర్మించే భాద్యత పూర్తిచేశామన్నారు.గతంలో విలువైన భూములను టి.డి.పి నాయకుల కబందహస్తాలలో కబ్జాకు గురిచేశారని ఆరోపించారు.ఈకార్యక్రమంలో ఉప ఎం.పి.పి కపుపూరు కోదండరామిరెడ్డి,ఎం.పి.డి.ఒ రమేష్,నాయకులు ప్రభాకర్‌రెడ్డి,వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి,జిల్లా వై.సి.పి ఉపాధ్యక్షులు మండల వెంకటశేషయ్య,మండల కన్వీనర్ మోహన్‌నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు



**నెల్లూరు అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త** జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా నిరోధించేందుకు విస్తృతంగా క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ బాల్య వివాహాల నివారణపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రభుత్వం తాజాగా జీవో నెంబరు 31,39లలో మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. బాల్య వివాహాలను చేయడం చట్టరీత్యా నేరమన్నారు. గ్రామ, వార్డు స్థాయి నుండి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులందరూ బాల్య వివాహాలను నిరోధించేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో కొన్ని బాల్య వివాహాలు ప్రభుత్వం దృష్టికి రాకుండానే జరిగిపోతున్నాయన్నారు. ముఖ్యంగా చదువుకోని తల్లిదండ్రులు, పేదలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు బాల్య వివాహాల పట్ల మొగ్గ చూపుతున్నారన్నారు. ఈ పరిస్థితులను నివారించేందుకు ఈ వర్గాల వారికి పూర్తి స్థాయిలో బాల్య వివాహాల వలన కలిగే అనార్థాల పట్ల అవగాహన కలిగించేలా రూపొందించిన కరపత్రాలను, గోడ పత్రాలను జిల్లాలోని ప్రతి సచివాలయం, స్కూల్స్, సంక్షేమ శాఖ వసతి గృహాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో గ్రామాల వారీగా, అలాగే మున్సిపల్ ప్రాంతాల్లో వార్డుల వారీగా గ్రామ, వార్డు స్థాయి బాల్య వివాహాల నిరోధక కమిటీలను ఈనెల 14వ తేదీలోపు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, డీపీఓలను ఆదేశించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన 1098 టోల్‌ఫ్రీ నెంబర్‌పై తొలుత వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి, స్వయం సహాయక సంఘాల సభ్యులకు తెలిసేలా చర్యలు చేపట్టాలని, అనంతరం వీరి ద్వారా ప్రజలందరికి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో జరిగే సమాఖ్య సమావేశాలకు హాజరగు స్వయం సహాయక మహిళ సంఘాల సభ్యులందరికి బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల పట్ల అవగాహన కలిగించేలా చర్యలు చేపట్టడంతో పాటు స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో కూడా బాల్య వివాహాల నిరోధంపై చర్చించాలన్నారు. ఈ సంవత్సరం జనవరి నుంచి సెప్టెంబరు వరకు నమోదు కాబడిన టీనేజ్ ప్రెగ్నెన్సీ వారి డేటాను సచివాలయం వారీగా సిద్ధం చేయాలన్నారు. అలాగే 12 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల బాలికల వివరాలను క్లస్టర్ వారీగా, సచివాలయాల వారీగా రూపొందించి వారి పరిస్థితిని ప్రతి వారం మహిళా సంరక్షణ కార్యదర్శి తెలియజేసేలా విధానాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై స్కూల్స్, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించేలా స్వచ్ఛంద సంస్థల సహకారంతో విద్యాశాఖాధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామ, వార్డు స్థాయిల్లో సంబంధిత సచివాలయాల మహిళా పోలీసులు, పరిపాలనకార్యదర్శులు, మండల స్థాయి అధికారులు బాధ్యత తీసుకొని బాల్య వివాహాలను నిరోధించేందుకు కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం బాల్య వివాహాలు జరపడం చట్టరీత్యా నేరమని తెలియజేసే గోడపత్రాలను జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, నెల్లూరు ఆర్డీఓ మాలోల, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, ఐసీడీఎస్ పీడీ హేన సుజన, డీపీఓ సుస్మితా, జిల్లా విద్యాశాఖాధికారి గంగా భవాని, దిశా డీఎస్పీ సురేష్‌బాబు, ఐటీడీఏ పీఓ మందా రాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, సోషల్ వెల్ఫేర్ డీడీ రమేష్, జిల్లా స్కిల్ డవలప్‌మెంట్ అధికారి విజయ్, వినీల్ కుమార్, చైతన్య జ్యోతి, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీనివాసరావు, డీసీపీఓ సురేష్ పాల్గొన్నారు.

# రాత్రిపూట గస్తీని ముమ్మరం చేయండి




**నెల్లూరు క్రైమ్, అక్టోబరు 10, ప్రభాతవార్త** నగరంలోని స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలు, ఇతర కేసుల నమోదు, దర్యాప్తుల గురించి సర్కిల్ వారీగా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి, సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. విజుబుల్ పోలీసింగ్, రాత్రి గస్తీని మరింత బలోపేతం చేయాలని, తద్వారా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలగాలని, వారి సమస్యలను ఓపికగా విని, చట్ట పరిధిలో న్యాయం చేయాలని సూచించారు. ప్రజల్లో పోలీసు శాఖపై నమ్మకం కలిగే విధంగా సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేర నియంత్రణలో భాగంగా అన్ని కూడళ్ళు, గ్రామ రహదారుల ప్రవేశం, నివేశ మార్గాలలో తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ముద్దాయిలకు శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు మరింత తగ్గే విధంగా నివారణకు మెరుగైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తప్పిపోయిన బాల, బాలికల కేసులలో త్వరితగతిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారి యొక్క ఆచూకీ తెలుసుకొని వారి యొక్క తల్లిదండ్రులకు అప్పగించాలని తెలిపారు. సమాజంలో జరిగే నేరాల పట్ల, సైబర్ నేరాలు, లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌లపై అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్య పరచాలని ఆదేశాలు జారీ చేశారు. కేసుల ఛేధింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెలుకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పీఓసీఎస్ఓ, రేప్ కేసులు, డెకాయిటీ, రాబరీ ప్రాపర్టీ వాహనాలు దొంగతనం, మిస్సింగ్ చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డీపీఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్‌బీడబ్ల్యూ, ఎన్‌డీపీఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేసుల దర్యాప్తు భాగా చేసిన, ముద్దాయిలను సత్వరమే అరెస్టు చేసి పెండింగ్‌లో ఉన్న కేసులను తగ్గించుటలో ప్రతిభ కనపరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ హిమవతి, (క్రైమ్)ప్రాద్, ఏఆర్, లీగల్ అడ్వైజర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు



**నెల్లూరు అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త** గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చివేసే పేద ప్రజల గృహనిర్మాణం సచివాలయ, ఆర్బీకేల భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయుటకు అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధికారులను కోరారు. మంగళవారం జడ్పీ సమావేశ మందిరంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన నవరత్నాలు పేదలందరికి ఇళ్లు, పంచాయతీ రాజ్, జల వనరుల శాఖలు చేపట్టిన అభివృద్ధి పనులు, ఏపీఎస్పీడీసీఎల్, వ్యవసాయ, విద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వివిధ సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. ఈ స్థాయి సంఘాల సమావేశాల్లో ఆయా శాఖల ద్వారా ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వివరించడంతో పాటు ఆయా కార్యకర్తల పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు, జడ్పీచైర్‌పర్సన్‌కి, స్థాయి సంఘాల సభ్యులైన జడ్పీటీసీ సభ్యులకు తెలియజేశారు. తొలుత జిల్లాలో గృహ నిర్మాణ పురోగతిని హౌసింగ్ పీడీ నాగరాజు వివరిస్తూ జిల్లాకు మంజూరైన 54,034 ఇళ్లలో ఇప్పటి వరకు 7134 ఇళ్ల పూర్తయ్యాయని, మరో 2129 ఇళ్ళకు స్లాబు వేశారని మిగతావి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ 322 సచివాలయ భవనాలను, 221 ఆర్‌బీకేలను, 132 ఆరోగ్య కేంద్రాలను, 7 బల్క్ మిల్క్ కలెక్షన్ యూనిట్లను నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని, వాటిని ప్రజలకు సకాలంలో అందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆయా పథకాలకు సంబంధించి పనులను నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ స్థాయి సంఘ సమావేశాల్లో శాసనమండలి సభ్యులు పి.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ భూపతి చిరంజీవి, హౌసింగ్ పీడీ నాగరాజు, వ్యవసాయ శాఖ జేడీ సుధాకరరాజు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమం



**ముత్తుకూరు,అక్టోబర్10,ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమమని టిడిపి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.మంగళవారం కృష్ణపట్నం గ్రామంలోని మనసుదేశ్వర స్వామి ఆలయంలో చంద్రబాబునాయుడు నిర్ధోషిగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ మంగళవారం ప్రత్యేక పూజలు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో వైసీపీ పాలన వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,జగన్మోహన్‌రెడ్డి ఈ సారి ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రం అతలాకుతలం అవుతుందని తెలిపారు.టిడిపి నాయకులు మీద,కార్యకర్తల మీద తప్పుడు కేసులు బనాయించి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు.రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే టిడిపి విజయకేతనం ఎగరవేసి అధికారం చేపట్టడం తథ్యమని ఆయన అన్నారు.చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఒక్క రూపాయి అవినీతి పాల్పడినట్లు చూపిన దాఖలు లేవన్నారు.భగవంతుడు గమనిస్తున్నారని వైసీపీ అరాచారాలకు మంగళం పడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.టిడిపి సానుభూతిపరులు కూడా కక్ష సాధింపు చర్యలు గురిచేస్తున్నారని తెలిపారు.వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గానికి చేసింది శూన్యమన్నారు.ఆయన అనుచరులు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు.కడిగిన అణిముత్యంలా చంద్రబాబునాయుడు జైలు నుండి బయటకు రావడం జరుగుతుందని ఆయన అన్నారు.వారి కుటుంబీకులు పేర్ల మీద పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.ముందుగా పార్టీ ఆఫీస్‌లో కార్యకర్తలతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి,కోదండరామయ్య,రాగల శివకృష్ణ,మల్లికార్జున యాదవ్,ఆలిముత్తు,కొత్తపల్లి రమేష్‌శర్మ,దీనయ్య,అక్కయ్యగారి ఏడుకొండలు,ఇంజేపల్లి ఆదిశేషయ్య,దండు శ్రీనివాసులు,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో తల్లిబిడ్డ సురక్షితం



**బుచ్చి అక్టోబర్ 10 ప్రభాతవార్త** పోషకాహారంతో తల్లిబిడ్డ క్షేమం అని అంగన్‌వాడీ టీచర్లు తెలియజేశారు. సూపర్‌వైజర్ శకుంతల నేతృత్వంలో మండలంలోని మునులపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పోషకాహార స్టాల్స్‌ను అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాటు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను ఎంపిడిఓ పెంచలశ్యామ్, సర్పంచ్ రమణారెడ్డి అధికారులు సందర్శించారు. తల్లుకు పోషణ కలిగిన బియ్యం ప్యాకిట్లు కూడా అందిస్తున్నట్లు అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా బాలామృతం అందించారు. అలాగే గర్భవతులకు ఎప్పటికప్పుడు పోషకాహారం అందిస్తు వారికి ఆరోగ్య విషయంపై సూచనలు ఇస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పోషకాహారాన్ని రుచి చూసి అధికారులు వారిని ప్రశంసించారు. పంచాయితీ సెక్రటరీ రమణమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సుచిత, శివపార్వతీ, నారాయణమ్మ, వెంకటరమణమ్మ, తల్లు లు, గర్భవతులు పాల్గోన్నారు.

## ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న వై.ఎస్ జగన్

**వరికుంటపాడు, అక్టోబర్10, ప్రభాతవార్త:** ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీటవేస్తు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని ఉదయగిరి మాజీ ఎ.ఎం.సి ఛైర్మన్ షేక్ ఆలీ అహమద్ అన్నారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపును ఎం.పి.డి.ఓ చేవూరి శ్రీదేవి ఆద్వర్యంలో నిర్వహించారు. ప్రత్యేక వైద్య బృందంచే రోగులకు వివిద పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీచేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎ.ఎమ్.సి ఛైర్మన్ షేక్ ఆలీఅహమద్ మాట్లాడుతు దేశంలో ఎక్కడాలేనివిదంగ విద్య, వైద్యానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదని అన్నారు. ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రామీణ స్తాయిలో ఈఉచిత వైద్యసేవలు ఎంతో తోడ్పాటునందిస్తాయన్నారు. పేదప్రజలను ధనవంతులుగ మార్చేందుకు సి.ఎం ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో సొసైటి అద్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులుతిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ మేడిద నారాయణమ్మ, ఎం.పి.టి.సి సభ్యురాలు వసంతకుమారి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జిలానీభాష, ఎం.ఇఒ టు రమణయ్య, సొసైటి డైరెక్టర్ జక్కం శ్రీనివాసులరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బద్దిపూడి హరి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి



**కోవూరు, అక్టోబర్10 ప్రభాతవార్త :** కోవూరులోని పెళ్లకూరు కాలనీ రెండవ సచివాలయంలో బుధవారం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా సచివాలయం కన్వీనర్లు, సచివాలయ ఉద్యోగులు, వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. స్థానిక సచివాలయంలో మంగళవారం ఈ కార్యక్రమంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది, ప్రత్యేకంగా ఈ శిబిరానికి ప్రజలందరినీ తీసుకువచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించిన ఇటువంటి మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు విడుదల కొరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**కోవూరు, అక్టోబర్10 ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సూచనల మేరకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ మంగళవారం స్థానిక వీరాంజనేయస్వామి దేవాలయంలో మండల టీడీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి ఇటువంటి కుటిల పన్నాగానికి శ్రీకారం చుట్టారన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఇప్పటికే ఆ విషయాన్ని ప్రజలు తీర్మానించుకున్నారన్నారు. నేతలు బాలరవి, వెంకట్, మహేష్, టవి కుమార్, మస్తాన్, వెంకటేశ్వర్లు, రవిచంద్ర, శ్రీనివాసులు, షరీఫ్, తదితరులు ఉన్నారు.

## గృహ నిర్మాణాల విషయంలో అలసత్వం వద్దు



**కోవూరు, అక్టోబర్10 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని అన్ని జగనన్న కాలనీల్లో ప్రస్తుతం జరుగుతున్న గృహ నిర్మాణాల విషయంలో అలసత్వం లేకుండా మరింత వేగవంతం అయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ డీఈ దయాకర్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గృహ నిర్మాణాల విషయమై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ లబ్దిదారులు కూడా ప్రభుత్వం ఇచ్చిన ఈ మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారికి కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఇంజనీ రింగ్ అసిస్టెంట్ల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, ఉన్నారు.

## పికెపాడు ఎర్రచెరువు బహిరంగ వేలం పాట

**అనంతసాగరం, అక్టోబర్10, ప్రభాతవార్త:** మండలంలోని పడమటికంభంపాడు లోని ఎర్రచెరువు కు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ సెక్రటరీ నరేంద్ర మంగళవారం తెలిపారు. ఇదివరకు రెండుసార్లు వేలంపాట నిర్వహించినా పాటలో పాల్గొనేవారు రాకపోవడంతో వాయిదా వేశామన్నారు. 16వ తేదీ ఉదయం 11గంటలకు గ్రామ సచివాలయం లో ఎర్రచెరువు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు 60వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు. పూర్తి వివరాలకు గ్రామ సచివాలయం లో సంప్రదించాలని ఆయన కోరారు.

## చంద్రబాబు క్షేమంగా తిరిగి రావాలని ప్రత్యేక పూజలు



**ఇందుకూరుపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త** మండలంలోని గంగపట్నం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద టీడీపీ శ్రేణులు చంద్రబాబునాయుడు క్షేమంగా తిరిగి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా మండల కన్వీనర్ రావిళ్ళ వీరేందర్‌నాయుడు పాల్గొని తొలుత వినాయకుడి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి, తర్వాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి వద్ద పూజా పునస్కారాలు నూతలపాటి అనిల్ శర్మ, రామకృష్ణ స్వామి నిర్వహించి టీడీపీ నాయకులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ సీనియర్ నేత కొండూరు సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, జనార్ధన్ గౌడ్, రమేష్‌రెడ్డి, జపుల సూర్యానారాయణ, మల్లిఖారుజన, పల్లిపాలెం నుండి నారాయణ, జాల రామయ్య, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలపై 18 వేల కోట్ల భారం మోపిన ముఖ్యమంత్రి



**కోవూరు, అక్టోబర్10 ప్రభాతవార్త** : విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలపై 18 వేల కోట్ల భారం మోపిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు కుచ్చుటోపీ పెట్టారని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ప్రారంభించిన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఈ ప్రభుత్వం కొనసాగించి ఉంటే నేడు సగం ధరకే విద్యుత్ లభించి ఉండేదన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు పెరిగాయని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గిస్తామని హామీ ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాట కూడా నిలబెట్టుకోలేక పోయారన్నారు. ఇంధనపు సర్దుబాటు స్లాబ్‌ల మార్పు ట్రూఅప్ చార్జీలు విధించడం వలన దాదాపు 18 వేల కోట్ల భారం ప్రజలపై పడిందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసిన పాపానికి జనం ఇంట్లో ఫ్యాన్‌లు వేసుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 200 వస్తున్న బిల్లు నేడు రెట్టింపు అయి 400 వస్తుందని పేర్కొన్నారు. దేశం అంతటా అన్ని రాష్ట్రాల్లో విద్యుత్ చార్జీలు తగ్గిస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రి పెంచుకుంటూ పోతూన్నరన్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో యూ నిట్ 16 రూపాయల వంతున కొని దానిని వినియోగదారులపై వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ కోతలు లేవు, చార్జీల బాదుడు లేవు, ట్రూఅప్ చార్జిలు, ఇంధనపు సర్దుబాటు చార్జీలు వినియోగదారులపై మోపకుండా ప్రభుత్వమే భరించిందన్నారు. టీడీపీ నేతలు రవికుమార్, సత్యనారా య ణరెడ్డి, విజయ్, మురళీకృష్ణారెడ్డి, గోపాల్, రంగారెడ్డి, రమణయ్య, లక్ష్మయ్య, భగవాన్, రాంబాబు, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు విడుదల కావాలంటూ తెలుగు మహిళల ప్రత్యేక పూజలు



**నెల్లూరు, అక్టోబరు10 ప్రభాతవార్త-విద్య** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత జైల్లో నుండి విడు దల కావాలని కాంక్షిస్తూ మంగళవారం నగరంలోని స్థానిక దర్గామిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో తెలుగు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కైంకర్యాలు చెల్లించి మెక్కులు తీర్చు కున్నారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో టెంకాయలు కొట్టి అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకురాలు మాజీ మున్సిపల్ చైర ర్పర్సన్ తాళ్లపాక అనూరాధ మాట్లాడుతు తమ పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఆద్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తెలుగుదేశంపార్టీపై కక్ష పూనారని, ఇందులో భాగంగానే ముఖ్యనేతలపై కేసులు, అరెస్టులు, అని తెలిపారు. రాష్ట్రంలో పతిపక్ష పార్టీ లేకుండా చేసేందుకు తమపార్టీ నాయకుల ఆర్ధిక మూలాలను దెబ్బతీసి వారిని మనో వేదనకు గురిచేశారన్నారు. ఎవ్వరెడ్డి బెదిరింపులు బెదిరించినా తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు బయపడేది లేదని స్పష్టంచేశారు. ఇపనైనా ముఖ్యమంత్రికి మంచిబుద్ది ప్రసాదించాలని కోరారు. మాజీ జెడ్పీటీసి విజేత రెడ్డి మాట్లాడుతు కక్ష్యారాజకీయలు రాష్ట్రంలో చోటు చేసుకోవటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రం రాజధాని కూడా లేకుండా పోవడానికి ముఖ్య మంత్రి అసమర్ధ పాలనే కారణమని దుయ్యబట్టారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి వస్తే రాష్ట్రం మరో భీహార్‌గా మారిపోతుందని, దీనిని ఎదుర్కొవాల్సి న అవసరం ప్రజలపై ఉందన్నారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రబివృద్దికి ఎంతో కీలకమని, తెలుగుదేశం పార్టీని ఆదరించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు మామిడాల మధు, మహిళా విభాగం నాయకురాళ్ళ తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు మత్స్యసహకార సంఘం ఆధ్యక్షునిగా కామేశ్వర రావు

**రాపూరు, అక్టోబరు10ప్రభాతవార్త** రాపూరు మత్స సహకార సంఘం నూతన అధ్యక్షునిగా గిలకపాటి కామేశ్వర రావు ఎంపికైనట్లు మత్స్యశాఖ సహాయ సంచాలకులు వి.వి. రంగనాథ్ బాబు తెలిపారు. మంగళవారం రాపూరు బిట్ 1 సచివాలయంలో ప్రస్తుత ఆధ్యక్షుడు రాపూరు ప్రకాష్‌పై సంఘంలోని డైరెక్టర్‌లు అవిశ్వాస తీర్మాణం నిర్వహించారు. ఈ తీర్మాణంలో 9 మంది డైరెక్టర్‌లకు గాను 8 మంది హాజరు కాగా వారిలో 7 మంది అవిశ్వాస తీర్మాణాన్ని అమోదించినట్లు ఎ.డి తెలిపారు. దీంతో సంఘం అధ్యక్షునిగా గిలకపాటి కామేశ్వర రావును సభ్యులు ఎన్నుకున్నారు. దీంతో సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన కామేశ్వర రావుకు సంఘానికి సంబందించిన రికార్డులు అప్పగించాలని ఎ.డి మాజీ ఆధ్యక్షునికి నోటీసులు జారీ చేశారు. ఈ అవిశ్వాస తీర్మాణంలో మత్స్యశాఖ అభివృద్ది అధికారి సురేష్ బాబు, సంఘం డైరెక్టర్‌లు, సభ్యులు, పిషరిస్ అసిస్టెంట్ కమల తదితరులున్నారు.

**అవిశ్వాస తీర్మాణం రద్దు చేయాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు** రాపూరు మత్స్యసహకార సంఘం ఆధ్యక్షునిగా వున్న తనపై పెట్టిన అవిశ్వాస తీర్మాణాన్ని రద్దు చేయాలంటూజిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ప్రస్తుత ఆధ్యక్షుడు రాపూరు ప్రకాష్ తెలిపారు. సహకార సంఘముల చట్టము1964 సెక్షన్, 34(12), 34(3)2, మైదానం నెం.19 కి విరుద్దంగా అవిశ్వాస తీర్మాణం పెట్టి దొంగచేతికి తాళం ఇచ్చిన చందాగాగిలకపాటి కామేశ్వర రావును తాత్కాలిక ఆధ్యక్షునిగా పదవి కట్ట పెట్టారన్నారు. గతీ ఏడాది చేరువులో దొంగతనంగా చేపలు పడుతుండగా సధరు వ్యక్తిని పోలీసులు పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఎ.డి చట్టాలకు బైలాకువిరుద్దంగా చేసిన ఈ అవిశ్వాసాన్ని రద్దు చేసి తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ప్రస్తుత ఆధ్యక్షుడు రాపూరు ప్రకాష్ చెప్పారు.

## పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాలపైన అవగాహన



**సంగం అక్టోబర్ 10 ప్రభాతవార్త** సంగం జెడ్పిహైస్కూల్‌లో ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండ్ రాజగోపాల్ తపా లాశాఖలో ఉన్న పలు పథకాల గురించి ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా శాఖలో ఉన్న పథకాల గురించి వారికి తెలియ జేసి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తపాలశాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉం టుందని సేవలను వినియోగించుకోవాలని కోరారు. తపాలా శాఖలో మహిళా సమ్మాన్‌సేవింగ్స్ సర్టిఫికేట్ సేవింగ్స్, సుకన్య సమృద్దియోజన పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటిపథకాలు ఉంటాయని వాటిని ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లోకి తీసుకొని వెళ్లి బాగస్వాములను చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. తపాలా సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ అక్రమం



వింజమూరు, అక్టోబర్10, ప్రభాతవార్త: టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి , జిల్లా టిడిపి కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని గంగమిట్ట , యాదవబజార్‌లో బాబుతో నేను అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులతో కలసి ఇంటింటికి తిరిగి స్కిల్‌డెవలప్‌మెంట్ శిక్షణలో ఎంతోమంది శిక్షణ పొంది ఉద్యోగాలు సంపాదించి నేడు ఉన్నతస్థానాల్లో ఉన్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో అక్రమం జరిగిందంటూ ప్రభుత్వం అభివృద్ధి ప్రధాతను అరెస్ట్ చేసిజైల్లో ఉంచిందన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నారనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం కక్షధోరణి సాగిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ ఛైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, టిడిపి మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, ఉదయగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గురజాలవాసునాయుడు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులుయాదవ్, నాయకులు పాములపాటి మాల్యాద్రి, శ్రీనివాసులు, తిరుపతాచారి, కొండపల్లి వెంకటేశ ర్లు, ఖాజావలి, నీలం పెరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలందరికి ఆరోగ్యం



**సీతారామపురం అక్టోబర్ 10 ప్రభాతవార్త** ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా సురక్షంగా ఉండాలని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేశారని ఏపి ఆరోగ్యశ్రీ ప్రత్యేకాధికారి డాక్టర్ యాదల అశోక్‌బాబు తెలిపారు. మంగళవారం సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి గ్రామంలో జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. కంటి వ్యాధి బాధితులకు స్వయంగా కళ్ళజోళ్లు పంపిణి చేశారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వృద్దులను ఏలా చూసుకుంటున్నారని ఒ వృద్దు రాల్ని ప్రశ్నించగా పెన్షన్ మందులు ఆరోగ్యంగా ఉండేందుకు డాక్టర్‌ను ఇంటివద్దకు పంపిస్తున్నారని రాజశేఖర్‌రెడ్డి కుమారుదు జగన్‌మోహన్‌రెడ్డి చల్లా ఉండాలని దీవించారు. వైద్యసిబ్బంది వాలింటరీ లు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ప్రతి ఒక్కర్ని ఇంటికి వెళ్లి కలిసి క్యాంపుకు తీసుకొని వచ్చి మెరుగైన వైద్యం అందిస్తున్నారని ఆయన తెలిపారు. మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేసిన జగనన్న పౌష్టికాహారం విశిష్టతను తెలిపారు. ధనవంతులతో సమానంగా పేదవారికి కూడా ఇంటి వద్ద కార్పోరేట్ వైద్యం అందించాలని భారత దేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒకరే పేదల ఆరోగ్యం కొరకు అన్ని గ్రామాలలో ఉచిత మెడకల్ క్యాంపును నిర్వహిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బా రెడ్డి, తహసిల్దారు ఎంవికె సుధాకర్‌రావు, ఎంపిడిఓ రంగసుబ్బరాయుడు, సర్పంచ్ పళ్లె విజయమ్మ, వైద్యాధికారిణి ఏ.స్వప్న తదితరులు పాల్గోన్నారు.

## చంద్రబాబు విడుదల కావాలని చర్చిలో ప్రార్దనలు



**సీతారామపురం అక్టోబర్ 10 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని సోంపల్లి గ్రామంలో ఐజాక్ మెమోరియల్ తెలుగుబాప్టిస్టి చర్చినందు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు ఆదేశాల మేరకు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తు త్వరగా విడుదల కావాలని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని వారు ప్రార్దనలు చేశారు. అలాగే భగవంతుడు పాలకులకు మంచి బుద్ది కలుగచేయాలని ప్రత్యేక ప్రార్దనలు జరిపారు. అనంతరం గ్రామంలో బాబుతోనేను కరపత్రాలు పంపడం జరిగింది. ఈకార్యక్రమంలో చర్చిపాస్టర్ ఐజక్ ప్రభువరన్, మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి, టిడిపి జిల్లా కార్యనిర్వహణా కార్యదర్శి నేలటూరు జాషువా, బూత్ ఇన్‌చార్జి జమ్మలమడుగు ఇజ్రాయిల్, డి.విజయ్‌కుమార్, సుధాకర్, రాజారత్నం, రాజా, సుచిత్, జాస్మిన్, తదితరులు పాల్గోన్నారు.

## జనసేన పార్టీలో భారీగా చేరిన మహిళలు, యువత



**కావలి రూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త** కావలి పట్టణం 16వ వార్డు బాలకృష్ణారెడ్డినగర్‌లో మంగళవారం జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో మహిళలు, యువత, ప్రజలు భారీగా జనసేన పార్టీలో చేరారు. వీరందరికి అళహరి సుధాకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బాలకృష్ణారెడ్డినగర్‌కు చెందిన జిలానీని వార్డు ఉపాధ్యక్షులుగా నియమించారు. అనంతరం అళహరి సుధాకర్ మాట్లాడారు. 16వ వార్డు ప్రజలు, మహిళలు వైసిపి ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు పడుతున్నామని నా దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ ప్రాంతం ఇప్పటికి కూడా అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మట్టి రోడ్డేనని చెప్పారన్నారు. సరైన డ్రైనేజి లేదని, మున్సిపాల్టీ వారు కాలువలు పూడికలు తీసి మట్టి రోడ్ల మీద వదిలేసిపోతున్నారని తెలిపారన్నారు. ఆ రోడ్లలో వాహన రాకపోకలకు ఎంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రేషన్‌కార్డుల్లో పేర్లు నమోదు చేయకుండా, ట్రాన్స్‌జండర్స్‌కు రావాల్సి న సదుపాయాలు అందించకుండా, ఇళ్ళ పట్టాలు, జగనన్న ఇళ్లు ఇవ్వలేదని చెప్పారన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని రెండు సార్లు గెలిపించుకున్నా వాళ్ళవాళ్ల బలగం దోచుకోవడమే తప్ప చేసిందేమి లేదని చెప్పారన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం మారి మన ప్రభుత్వం వస్తుందని అప్పుడు కావలిని కనకపట్నం చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమం ఇంతటి ద్విగ్విజయంగా జరగడానికి సహకరించిన జానీ, జిలానీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి సమ్మును వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి, అధికార ప్రతినిధి రుషికేష్, కోఆర్డినేటర్ సుధీర్, కావలి నియోజకవర్గ పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్, బాబురావు, జిలానీ, కృష్ణయ్య, రాజు, రమణయ్య, షమ్మి, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాందవ సేవా ట్రస్ట్ సేవలు మరువలేనివి



**కావలి రూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త** ఆపద్బాందవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు దామా మధుసూదనరావు పేద ప్రజలకు చేస్తున్న సేవలు మరువలేనివని వివిధ స్వచ్ఛంద సంస్థల గౌర వాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా తెలిపారు. ఆపద్బాందవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం కావలి కాలేరుగుంట గిరిజన కాలనీలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి మాలినీ దేవి, డాక్టర్ నరేంద్రబాబు, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ శశిధర్, డాక్టర్ దినకర్‌లు పాల్గొని 150 మం ది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్.కె.ఖాదర్‌బాషా మాట్లాడారు. ఆపద్బాందవ సేవా ట్రస్ట్ ద్వారా అధ్యక్షులు మధుసూదనరావు ప్రతి సంవత్సరం సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. గ్రామీణ వైద్యులు(ఆర్‌యంపి)గా ప్రతి రోజు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వైద్యులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అభినవ ఘంటసాల రామచంద్రరావు, పి.వి.రమణయ్య, వట్టూరు మస్తానయ్య, మాలకొండారెడ్డి, ఖాదర్‌బి, జమీర్, బ్రహ్మయ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగం పెను ముప్పు



**వింజమూరు, అక్టోబర్10, ప్రభాతవార్త:** సమాజంలో పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగం పెను ముప్పుగా మారనుందని ధరణిసేవా సమితి ప్రతినిధి యల్లాల రఘురామిరెడ్డి పేర్కొన్నారు . మంగళవారం వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్‌కంపెనీ ఒఎన్‌జిసి వారు అం దించిన ఝూట్ బ్యాగ్‌లను పాఠశాల ఉపాధ్యాయులకు రఘురామిరెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని అధ్యాపకులకు, అధ్యాపకేంద్ర సిబ్బందికి జనపనార బ్యాగులు అందించారు. వారి ద్వారా ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్ధాలను తెలియజేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నారు. రఘురామిరెడ్డి సోదరుడు యల్లాల వెంకటరామిరెడ్డి కేంద్ర పొల్యూషన్‌బోర్డ్ మెంబర్‌గా ఉండడంతో రాష్ట్రంలో ప్లాస్టిక్ వలన జరిగే అనర్ధాలను వివరిస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నారన్నారు. ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, బయపురెడ్డి శివారెడ్డి, కాటం నాగేశ్వర్‌రెడ్డి, పి.కృష్ణారెడ్డి, యల్లాల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 250 కేజిలు బియ్యం వితరణ

**బిట్రగుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందజేసేందుకు కాంద్ర యువనేస్తం వ్యవస్థాపక అధ్యక్షులు కాంద్ర సతీష్‌నాయుడు ఆధ్వర్యంలో ఆయన మిత్రబృందం మంగళవారం 250 కేజిల బియ్యాన్ని వితరణగా చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి విద్యార్థులు విద్యనభ్యసించేవారని వారికి మధ్యాహ్న భోజనం అందజేస్తే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సతీష్‌నాయుడు దృష్టికి గతంలో తీసుకొచ్చారు. దీంతో కళాశాలని సందర్శించిన సతీష్‌నాయుడు అక్కడ వసతుల్ని పరిశీలించడంతో పాటు ప్రిన్సిపాల్ అభ్యర్థన మేరకు ఈ విద్యా సంవత్సరం అంతా విద్యార్థులకు అవసరమయ్యే భోజనానికి సంబంధించి బియ్యాన్ని తనవంతు వితరణగా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా ఆయన బృందం సభ్యులు పీట్ల ప్రత్యూష, శ్రీనులు వీటిని కళాశాల అధ్యాపక బృందానికి అందజేశారు. దీంతో దాతకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకం తనిఖీ



**బిట్రగుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త** బోగోలు మండలం తాళ్ళూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మంగళవారం ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థుల్ని సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనం తరం నాడు-నేడు పనుల పురోగతిని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సి.హెచ్.నాగరాజుని అడిగి తెలుసుకు న్నారు.ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది వున్నారు.

## నేడు తాళ్ళూరులో జగనన్న ఆరోగ్య సురక్ష

**బిట్రగుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త** బోగోలు మండలం తాళ్ళూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు వాలంటీర్లు తమ క్లస్టర్ పరిధిలోని ప్రజలను తీసుకొచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు.

## చంద్రబాబు జైలు నుండి విడుదల కావాలంటూ కావలి శివాలయంలో పూజలు



**కావలి, అక్టోబరు 10 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జైలు నుండి త్వరగా విడుదల కావాలంటూ మంగళవారం తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయంలో దీపాలను వెలిగించి ప్రదక్షణల అనంతరం చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యుల పేర్లపై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా రోజుకో విధంగా ఆందోళనలు చేస్తున్నామన్నారు. ఈ రోజు చంద్రబాబునాయుడు త్వరగా జైలు నుండి విడుదల కావాలని కావలి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. జగన్మోహన్‌రెడ్డి సైకోలా వ్యవహరిస్తున్నారన్నారు. సైకో ముఖ్యమంత్రి పాలనలో ఏపిలో దారుణాలు జరుగుతున్నాయన్నారు. పూర్తి కుట్రతోనే చంద్రబాబుని జైల్లో పెట్టారని మండిపడ్డారు. త్వరలో మా నేత చంద్రబాబునాయుడు జైలు నుండి బయటకి రావాలని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామికి మొక్కుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి అన్నపూర్ణ శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నాయకులు పోతుగంటి శ్రీకాంత్, కోటా రమేష్, గొట్టిపాటి రాము, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మోర్ల వెంకట్రావుని పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు మోర్ల వెంకట్రావుపై సోమవారం రాత్రి వైసిపి నాయకులు దాడి చేశారు. తీవ్ర గాయాలతో మోర్ల వెంకట్రావు కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.ఈ సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మంగళవారం వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరిగే తిరునాళ్ళకు గ్రామ పెద్దల సమక్షంలో శీతల పానీయాలు అమ్మేందుకు పాట నిర్వహించుకున్నారని మాలేపాటికి తెలిపారు.దానికి విరుద్ధంగా కొంతమంది శీతల పానీయాలు అమ్ముతున్న విషయాన్ని తాను అడిగినందుకు కొందరు వైసిపి నాయకులు నన్ను తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. ఈ సందర్భంగా మాలేపాటి ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. తప్పుని ప్రశ్నించినందుకు దారుణంగా కొట్టడం ఏమిటని ప్రశ్నించారు. వైసిపి నేతల దారుణాలకు ఇటువంటి సంఘటనలే నిదర్శనమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యులకు అండగా వుంటామన్నారు. ఆయనకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని మాలేపాటి హెచ్చరికలు చేశారు.

## సంక్షేమం పేరుతో దోపిడీ

**బిట్రగుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఒక చేత్తో సంక్షేమ ఫలాలు ఇస్తూ మరో చేత్తో అంతకు రెట్టింపుగా ప్రజల నుంచి దోచుకుంటుందని సిపియం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఆరో పించారు. సిపియం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక పోరుబాట పాదయాత్ర మంగళవారం రాత్రి బోగోలు మండలం ముంగమూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ మోటార్లకు మీటర్ల ఏర్పాటు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచడం, వివిధ వర్గాల ప్రజలకు లబ్ధిచేకూర్చకుండా వారి వ్యతిరేక విధానాలతో అణిచివేయడం, సాగునీరు, తాగునీరు అందించడంలో వైఫల్యం వంటి సమస్యలపై పాదయాత్ర చేస్తూ ప్రజల్ని చైతన్యపరుస్తామన్నారు. పాదయాత్ర ఈ నెల 13వ తేదిన ముగింపు సందర్భంగా నెల్లూరు నర్తకీ సెంటర్ వద్ద బహిరంగ సభ నిర్వహిసున్నామని కావున ప్రజలు, ప్రజాతంత్రవాదులు, మేధావులు తమ అమూల్యమైన అభిప్రాయాలు, సలహాలు ఇచ్చి ఈ బహిరంగ సభని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కావలి నుండి బోగోలు మండలానికి చేరుకున్న పాదయాత్రకు సిపియం నేతలు, సానుభూతిపరులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా ఉపాధ్యక్షురాలు రెహనాబేగం, సీనియర్ నాయకులు టి.మాల్యాద్రి, జిల్లా కమిటీ సభ్యులు పి.పెంచలయ్య, జి.వెంకటేశ్వర్లు, వేణు, బాదుల్లా, జి.శేషయ్య, మండల సిపియం కార్యదర్శి తుమ్మల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ సబ్ జూనియర్ ఎంపికలు నేడు

**కోవూరు,అక్టోబర్10 ప్రభాతవార్త** : నెల్లూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్ స్థాయి బాలబాలికల జట్ల ఎంపికలు బుధవారం కోవూరు మండలం పా టూరు ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి బీవీ రమణయ్య తెలిపారు. మంగ ళవారం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ బుధవారం మధ్యా హ్నం 3 గంటల నుంచి సబ్ జూనియర్ జిల్ల స్థాయి బాలబా లికల జట్ల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు 2007 ఏప్రిల్ 1వ తేది తరువాత జన్మించి ఉం డాలన్నారు. ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికేట్ తప్పక తీసుకురావాలన్నారు. ఎంపికైన సబ్ జూనియర్ బాల బాలికల జట్లు క్రీడాకారులు ఈ నెల 18వ తేది అన్నమయ్య జిల్లా కేవీ పల్లి మండలంలో జరగబోయే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. మరింత సమాచారం కొరకు 9490320435 , 7989049566 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## మునుపెన్నడూ లేని సుపరిపాలన అందిస్తున్న ఘనుడు




**వలేటివారిపాలెం అక్టోబరు 10, ప్రభాతవార్త** ఈ దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని సుపరిపాలన అందించి న ఘనుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి అన్నారు. అందుకే ఆ యన ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ కావాలని ఆయన సుదీర్ఘ ఉపాన్యాసంలో వివరించారు.మంగళవారం వలేటివారి పాలెంలో 'ఈ రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు కావాలి" అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహిం చా రు.మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగాపాల్గొని జగనే మళ్లీ ఎందుకు ఈరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కావాలో వివరించారు. గత నాలుగేన్న రేళ్లలో ఆయన అందించిన సుపరిపాలన దేశంలోనే మునుపెన్నడూ అందించలేదని తెలిపారు.గత పాలకులు ప్రజలకు కూడు,గుడ్డ,నీడ ప్రధాన అంశాలుగా పరిపాలిస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి వీటితోపాటు విద్యవైద్య సౌకర్యాలను అందించాలని కంకణం కట్టుకున్న ఉన్నతాశయం కలిగిన మహానేత అన్నారు.ఎన్నికల మ్యానిపే స్టోలో ఇచ్చిన హామీలను 98శాతం నెరవేర్చినట్లు చెప్పారు.అభివృద్ధి సంక్షేమ పథకాలను కులమతవర్గ
రాజకీయ,ప్రాంతాలకతీతంగా అర్హులందరికి అందించిన ఘనత చరిత్రలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.పేదరికం నిర్మూలనే ధ్యేయంగా పలు పథకాలు ప్రవేశపెట్టి ప్రతి పథకాన్ని అర్హులందరికి అందించెందుకు ఆయన చేపట్టిన విధానం ప్రపంచానికే ఆదర్శ నీయమన్నారు.సామాజిక పించన్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే సకాలంలో అందించే వారి దీవెనలు పొందుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా అమ్మ వడి,రైతు భరోసా,జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన,సున్నావడ్డీ ఆసరా తదితర పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు బటన్ నొక్కి జమచేస్తున్న దమ్మున్న నేత జగన్‌మోహన్‌రెడ్డిఅని వ్యాఖ్యానిం చారు.ప్రజల్లో నెలకొన్న అసమానతలు రూపుమాపెందుకు ఆయన ఈ పథకాలను ఎన్ని అవాంతరాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో అమలు చేస్తున్నట్లు వివరించారు.ఇన్ని పథకాలు పారదర్శకంగా అందిస్తే ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ తప్పకుండా అధికారంలోకి రానున్నారని ఆయన జోస్యం చెప్పారు. ఇదే విషయాన్ని పలు సర్వేలు సైతం వెల్లడిస్తున్నట్లు వివరించారు.నవంబరు 1నుంచి 10వరకు ప్రతి సచివాలయ పరిధిలో జగన్ మళ్లీ ఈ రాష్ట్రానికి ఎందుకు కావాలో ప్రజలకు వివరించనున్నట్లు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి తెలిపారు.

**చంద్రబాబునాయుడు అరెస్టులో రాజకీయమా..!** తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టు విషయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సంబంధం లేదన్నారు. ఆయన అరెస్టు విషయం న్యాయవ్యవస్థ పరిధిలో నిదన్నారు. కోర్టులు జైళ్ల పరిధిలోని అంశాన్ని జగన్‌మోహన్‌రెడ్డికి ఆపాదించడం సమంజసం కాదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం విషయం 2017నుంచి కేంద్ర దర్యాప్తు సంస్థల పరిధిలో జరగుతుందన్నారు.అయితే వైసీపీకిగానీ, జగన్‌మోహన్‌రెడ్డిని సంబంధం లేని అంశం అన్నారు.

**రామాయపట్నం పోర్టులో అవినీతా...** స్థానిక రాజకీయాలను గురించి ప్రసావిస్తూ రామాయపట్నం పోర్టు నిర్మాణంలో తనకు 2వేల కోట్లు ముట్టినట్లు ఓ నాయకుడు ఆరోపించడం ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. పోర్టు నిర్మాణమే రూ.3400కోట్లుతో చేపడుతుంటే ఇప్పటికే 2250కోట్లు మేర పనిజరుగుతుంటే, ఇక 2వేలకోట్లు అవినీతి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మట్టి,ఇసుక,రాళ్లను అమ్ముకుంటున్నట్లు ఆరోపిస్తున్నారు. మానుగుంట కుటుంబానికి ఆ చరిత్రా ఉందా... ఉంటే తాము దశా బ్దాలుగా రాజకీయాలు చేసేవారమేనా అని ప్రశ్నించారు. ఇకపోతే తాను గ్రామాల్లో తగాదాలు పెట్టి రెచ్చకొట్టే చర్యలు చేస్తున్నట్లు నిరాదారమైన ఆరోపణలు చేయడం సమంజసం కాదు, అలాంటివి ఉంటే ఎక్కడో చేప్పాలి ఆయన ప్రశ్నించారు.తొలుత ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతి, పార్టీ అధ్యక్షుడు వీరాస్వామి తదిత రులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు ఇంటూరి హరిబాబు,నలమోతు చంద్రమౌళి, సంజీవరెడ్డి,యాళ్ల శివకుమార్‌రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి,గురిజాల కిష్టయ్య,గోపి,కట్టా హనుమంతరావు, రోళ్లపాడు శివరామిరెడ్డి, వేణుగోపాలరెడ్డి,ఎల్లయిసీ మాల్యాద్రి,చౌడబోయిన యానాది, పెయ్యల మల్లికార్జున, పరిటాల శింగయ్య, సర్పంచ్‌లు వింజం వెంకటేశ్వర్లు, సతీష్, దేగా బుజ్జి,కుంబాల క్రాంతికుమార్,నల దలపూరు నుంచి ఉన్నం వెంకటేశ్వర్లు, అత్తంటివారిపాలెం మద్దాళి రామారావు, గోవిందయ్య,వేణు, నరసిం హారావు,శాఖవరం వడ్లమూడి నరసయ్య, నవులూరి రత్తయ్య, అంకభూపాలపురం తిరుపతరెడ్డి తదితరులు ఉన్నారు.సభానంతరం పలువురు వారి వారి సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందచేశారు. వలేటివారి పాలెంకు చెందిన పలువురు ముస్లింలు గ్రామంలో నెలకొన్న గ్రామ భూసమస్యపై వినతి పత్రం అందచేశారు.

## గడప,గడపలో సమన్వయకర్తకు వినతుల హారతి



**జలదంకి, అక్టోబర్10,ప్రభాతవార్త**:అయ్యా మాకు కరంటు సక్రమంగ వుండడంలేదు,వర్షంవస్తే మురుగే మురుగు,సిమెంటురోడ్లు వేయించం డయ్యా ఇలా సమస్యల హారతితో దళితులు వై.సి.పి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డికి స్వాగతం పలికారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తున్న గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండల పరిధిలోని అన్నవరంలో మంగళవారం నిర్వహించారు.ఈసందర్భంగ ప్రధాన గ్రామంనుంచి శ్రీకారంచుట్టిన మేకపాటి హరిజన,అరుందతీ కాలనీలలోకి ప్రవేశించారుఅక్కడే పలువురు మహిళలు రాజగోపాలరెడ్డికి తాము పడుతున్న అవస్తలగూర్చి ఏకరువుపెట్టారు.ముఖ్యంగ నివేశన స్తలాలు,కాలనీలతోపాటు సిమెంటురోడ్ల నిర్మాణం,కరంటు కష్టాలను గూర్చి ఆయకు వివరించి విన్నవించారు.వెంటనే రాజగోపాలరెడ్డి ట్రాన్స్‌కో,హౌసింగ్ ఎ.ఇలతో మాటా డారు.పరి ష్కారానికి తీసుకోవలసిన చర్యలగూర్చి ఆదేశించారు.అంతకు ముందు మండల నయాకన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి ఆద్వర్యంలో మేకపాటి రాజగోపాలరెడ్డి ఘనస్వాగతం పలికారు.పూలవర్షం కురిపిస్తు బానాసంచా పేళుళ్ళ మద్య డప్పువాయిద్యాల నడుమ ముందుకు సాగిన ప్రోగ్రామ్‌లో గ్రామ సర్పంచ్ గుమ్మిడి మార్తమ్మతో పాటు జట్.పి.టి.సి సభ్యురాలు మేదరమెట్ల శివలీలమ్మ,ఆయన వెంటకదిలారు.ప్రతి ఇంటికి వెళ్ళి ఆయన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పదకాలను గూర్చి వివరించారు ప్రభుత్వ ఫలాలు అన్నీ అందుతున్నాయా,అర్హతవుండి ఇంకా ఏమైనా రావలసి అందవలసివుందా అంటు ఆరాతీశారు.ఎన్నికల్లో ఇచ్చినహామీలన్నింటిని నెరవేర్చిన ఘనత మనజగనన్నది కావున అందరు మరోమారు అండగా నిలవాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎం.పి.డి.ఒ శ్రీధర్,తహసిల్‌దార్ పద్మావతి,అన్నిశాఖల అదికారులతోపాటు వై.సి.పినేతలు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,కేతిరెడ్డి రవిరెడ్డి,రావి ప్రసాద్,ఎస్.వి శేషారెడ్డి,కోర్సి పాటి రామిరెడ్డి,గుమ్మిడి రమేష్,దామెర్త దేవదాసు,గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు గుర్రం దనూష్,పరసు మాల్యాద్రి,ఎనమల ప్రసాద్,కమ్మవారిపాళెం సర్పంచ్ తమ్మినేని సతీష్‌బాబు,వంటేరు లక్ష్మీనరసారెడ్డి,డాకా గోపాల్‌రెడ్డి,కొత్తపాళెం మస్తాన్‌రెడ్డి,బ్రాహ్మణక్రాక శ్రీధర్‌రెడ్డి,మాధవరెడ్డి పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డిని కలసిన బోగోలు మండల నేతలు



**బిట్రగుంట, అక్టోబర్10,ప్రభాతవార్త**:వై.సి.పి జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని మంగళవారంనెల్లూరులోని ఆయన నివాసంలో బోగోలు మండల వై.సి.పి నేతలు మార్యాదపూర్వకంగ కలిశారు.ఈసందర్బంగ మండల వై.సి.పి కన్వీనర్‌గా ఇటీవల రెండవసారి నియమితులైన మద్దిబోయిన వీరరఘుయాదవ్ నాగులవరం సొసైటి అధ్యక్షుడు సుంకే మాల్యాద్రి,సీనియర్ పార్టీ నేతలు పి రమణయ్య నాయుడు,పర్రి అంకులయ్య,కర్తం సురేందర్‌రెడ్డి,ఎం.పి.టి.సి సభ్యులు ఎకె సుందర్‌రాజ్,పలువురు వేమిరెడ్డిని శాలువాలతో సత్కరించారు.అనంతరం మండలంలోని సమస్యలు ఆయనకు వివరించగ వాటి పరిష్కారంకోసం కృషిచేస్తామనిపార్టీ పటిష్టంగ తయారుచేసి త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో దిశానిర్దేశంచేసిన కార్యక్రమాలను అమలుచేసేందుకు కార్యకర్తలు,నాయకులు,గృహసారధులు సమన్వయం చేసుకొని నిర్వహించాలని సూసించారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి అదికారంలోకి తీసుకొచ్చి మరోసారి ముఖ్యమంత్రిగ చేయాల్సిన భాద్యత అందరిపై వుందని ఎక్కడైనా లోటుపాట్లువుంటే సర్దుకుపోయి అందరిని కలుపుకొని పోవాలని సూసించారు.

## ప్రజలకు మెరుగైన ఆరోగ్యసేవలే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం



**డాక్యుమెంట్ పోయినది**

SPSR నెల్లూరు జిల్లా, బోగోలు మండలం, బిట్రగుంట గ్రామానికి చెందిన మా తండ్రి షేక్ అబ్దుల్ జబ్బార్ సాహెబ్ (లేట్) S/o కుతుబుద్దీన్ సాహెబ్ (లేట్) కు సంబంధించిన కావలి రిజిస్ట్రార్ఆఫీసు నందు రిజిస్టర్ కాబడిన **డాక్యుమెంట్ నెం.43/1971, పట్టా నెం.195, సర్వే నెం.303 A/2 లో 0.04 3/4 సెంట్ల** ఖాళీ స్థలానికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ బోగోలు బజారువీధి నుండి మోటారు సైకిల్ పై కప్పరాళ్ళతిప్పకు వెళుతుండగా మార్గమధ్యలో పోయినది.ఎవరికైనా దొరికినయెడల క్రింది సెల్ నెం.కు తెలియజేయగలరు.
**మహ్మద్ అబ్దుల్ సుభాన్ S/o అబ్దుల్ జబ్బార్ సాహెబ్(లేట్)**
సెల్ నెంబర్: 8978326347

**శానాయపాళెం(రాపూరు),అక్టోబరు10ప్రభాతవార్త** రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని శానాయపాళెం సర్పంచ్ కొండూరు విష్ణుప్రియ తెలిపారు. మంగళవారం శానాయపాళెం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ శిభిరంలో పలు వ్యాధులకు సంబందించిన నిపుణులైన వైద్యులు పాల్గొని సచివాలయం పరిధిలోని ప్రజలకు వైద్య పరిక్షలను నిర్వహించారు. వైద్య పరిక్షలను చేయించుకున్న వారికి జగనన్న ఆరోగ్య సురక్ష మందుల కిట్‌నుసర్పంచ్ విష్ణుప్రియ యంపీడీఓ అప్పాజీతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరకినాణ్యమైన వైద్య సేవలను అందించాలన్న బృహత్ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్యసురక్ష పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందులో బాగంగా ముందుగా ఆరోగ్య కార్యకర్త గ్రామా వాలంటీర్ల సహాయంతోగ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి 7 రకాలైన ఆరోగ్య పరిక్షలను నిర్వహించడం జరిగిందన్నారు.ఈ పరిక్షలలో వైద్య సేవలుఅవసరమైన వారిని గుర్తించి వారికి జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరంలో వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపీడీఓ అప్పాజీ, యంఇఓలు గుండవోలు శ్రీనివాసులు, జిలానీ భాషా, వేపినాపి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ప్రమీలా రాజకుమారి, డాక్టర్ సూర్యధర్మేంద్ర, చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ చందన్ రెడ్డి,కంటి వైద్యురాలు డాక్టర్ నర్మదా దేవి, వేపినాపి పిహెచ్‌సి వైద్య సిబ్బంది, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, తదితరులున్నారు.

## చంద్రబాబు తిరిగి రావాలంటూ అయ్యప్ప స్వామికి పూజలు



**రాపూరు,అక్టోబరు10ప్రభాతావర్త** తెలుగుదేశం పార్టీ జాతియ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుండి కడిగిన ముత్యంలా తిరిగిరావాలంటూ రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి, శ్రీశ్రీశ్రీ అభయంజనేయ స్వామి వారి ఆలయాలలో మంగళవారం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాపూరు మండల ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్షలలోబాగంగా జైలుకు వెల్లిన నారా చంద్రబాబు నాయుడు తిరిగి ఆరోగ్యంగా ప్రజా క్షేత్రంలోకి తిరిగి రావాలంటూ పూజలు వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతిపార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కొండ్లపూడి రాఘవ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిది నువ్వులశివరామకృష్ణ, రాష్ట ఎస్‌సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరి పచ్చిగళ్ల రత్నం,తెలుగుమహిళా ఆధ్యక్షురాలు చిల్లువూరి రమణమ్మ,రాపూరు పట్టణ టిడిపి ఆధ్యక్షుడు వై.కోటి, సెంట్రల్ బ్యాంకుమాజీ డైరెక్టర్ బత్తిన శ్రీహరి రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులుపాపయ్య, పరంధామయ్య, బాలయ్య, మహేష్, చింతగుంట రాజా, పచ్చిగళ్ల వెంకటేశ్వర్లు, మధునాయుడు, వసంత్,జయరామి రెడ్డి, శివా రెడ్డి, నరసయ్య, బాలకృష్ణ, వేమయ్య, పలువురు టిడిపి నాయకులు,కార్తకర్తలు వున్నారు.

## అసైన్డ్ భూముల అర్డినెన్స్ సవరణ రద్దు చేయాలంటూ ధర్నా




**రాపూరు,అక్టోబరు10ప్రభాతవార్త** రాష్ట ప్రభుత్వం తీసుకువచ్చిన అసైన్డ్ భూముల సవరణ చట్టాన్ని రద్దు చేయాలంటూ అఖిల భారత రైతు కూలీ సంఘం మంగళవారం రాపూరు తహశిల్దార్ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐకెయంఎస్ జిల్లా కన్వినర్ డిపి పోలయ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం 1954 నుండి 2002 మధ్య అసైన్డ్ భూములు పోందినధళితులు,నిరుపేదలకు పూర్తి యాజమాన్య హక్కులు ఇస్తామంటూ నూతనంగా తెచ్చిన అసైన్డ్ భూముల సవరణ చట్టంవలన దళితులు, నిరుపేదలు నష్ట పోతారన్నారు. వెంటనే ఈ అర్డినేన్సను రద్దు చేయడంతో పాటు భూస్వాములఆధీనంలో వున్న మిగులు భూములను వెంటనే పేదలకు పంచిపెట్టాలన్నారు. దీంతో పాటు ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన అసైన్డ్ భూముల వివరాలను గ్రామ పంచాయితీల వద్ద, సచివాలయాల వద్ద ప్రదర్శించా లన్నారు.కోనేరు రంగారావు సిపారసులు ఆమలు చేయాలని, 2013 భూ సేకరణ చట్టాని పట్టిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జిల్లా కన్వినర్ కె.రమేష్, జిల్లా కార్యదర్శి వై.సుధాకర్ పలువురు పేదలు వున్నారు.

## ముంపువాసులకు నేదురుమల్లి చోరవతో పట్టాలు పంపిణీ చేసిన పాపకన్ను



పెనుబర్తి(రాపూరు),అక్టోబరు10ప్రభాతవార్త రాపూరు మండలంలోని తెలుగుగంగ పునరావస కేంద్రమైన పెనుబర్తి గ్రామ వాసులకు వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు,మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి గ్రామ నాయకుడు కోప్పల లీలా మోహన్ రెడ్డితోకలసి ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. కండలేరు జళాశయం నిర్మాణంలో సుమారు 40 సంవత్సరాల క్రితం ఈ గ్రామంముంపుకు గురికావడంతో వారికి నూతనంగా అధికారులు అప్పట్లో పునరావస కేంద్రం ఏర్పాటు చేసి ఇంటి స్థలాలను కేటాయించారు. దీంతో వారు ఇంటి నిర్మాణాలు చేపట్టినారు. కాని నాటి నుండి వారు ఎంత మంది అధికారులు, నాయకులు చూట్టూ ప్రదక్షిణాలు చేసిన వారికి ఇంటి స్థలాలకు సంబందించిన పట్టాలు మాత్రం ఇవ్వలేదు. దీంతో ఇటివల గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమానికి గ్రామానికి విచ్చేచిన తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌బోర్డు ఛైర్మన్,వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి వారు గ్రామ నాయకుడు కోప్పల లీలా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాపూరు మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి ద్వారా సమస్యనుచెప్పి తమకు ఇంటి పట్టాలు ఇప్పించాలని నేదరుమల్లిని కోరారు. ఇందుకు స్పందించిన నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి 15 రోజుల లోపు మీకు ఇంటి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, గ్రామంలో ఇంటి స్థలాలు మంజూరైన వారందరికి వెంటనే పట్టాలు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దీంతో అధికారులు అప్పట్లో ఇంటి స్థలాలు మంజూరైన వారి జాబితాను పరిశీలించి ఇందుకు సంబందించిన పట్టాలనుతయారు చేశారు. నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డిగ్రామ నాయకులు కోప్పల లిలా మోహన్ రెడ్డి, మాదమాల శ్రీహరి రెడ్డి, బండి శ్రీనివాసుల రెడ్డిలతో కలసి పట్టాలనుపంపిణీ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం 15 రోజుల లోపు ఇంటి పట్టాలను ఇప్పించిన నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి,పెనుబర్తి పునరావసం కేంద్రం ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.అలాగే తమ గ్రామ సమస్యను పరిష్కరించడంలో చోరవచూపిన గ్రామ నాయకుడు కోప్పల లీలా మోహన్ రెడ్డికి, పాపకన్ను మధుసూధన్ రెడ్డికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## రకరకాల వంటకాలతో అలరించిన ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల ఫుడ్ ఫెస్టివల్



**కావలి, అక్టోబరు 10 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో రకరకాల రుచికరమైన వంటకాలతో మంగళవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆహారప్రియులను అలరించింది. కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు రుచికరమైన వంటకాలతో 25 స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు. పలు జూనియర్ కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు విచ్చేసి పలు ఆహార పదార్థాలను కొనుగోలు చేశారు. కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి మాట్లాడారు. విద్యార్థులకు మానసిక ఉల్లాసం కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కష్టం విలువ, రూపాయి విలువ, మార్కెటింగ్, తదితర ఆలోచనలు ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం అంతా మానవ మేదస్సు నుంచే ఉద్భవించింది




**కోవూరు, అక్టోబర్10 ప్రభాతవార్త :** మనిషి యొక్క మెదడు అనేక సృజనాత్మక ఆలోచనలకు నిలయమని, ప్రస్తుతం చూస్తున్న ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమంతా మానవ మేదస్సు నుంచే ఉద్భవించిందని వెంకటగిరి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి. ముని రవిచంద్ర అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రొఫెషనల్ ఎథిక్స్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు రాతి యుగం నుంచి నేటి సాంకేతిక యుగం వరకు ఎదిగే క్రమంలో అనేక అద్భుతమైన సృజనాత్మక ఆలోచనలు రూపుదిద్దుకున్నాయన్నారు. నేటి యువ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు తాము కళాశాలలో అధ్యయనం చేసిన వివిధ ఇంజనీరింగ్ సిద్ధాంతాలను, సూత్రాలను వైజ్ఞానిక , సాంకేతిక అంశాలను నిజ జీవితంలో ఆచరణాత్మకంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ విలువలతో కూడిన విజ్ఞానం విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు వృత్తి నైపుణ్యాలతో పాటు వృత్తి పరమైన విలువలను నైతిక బాధ్యతను ఆచరించి దేశాభివృద్ధికి దోహదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐఐసీసీ విభాగాధిపతి డాక్టర్ పి. చక్రపాణి, కళాశాల ఎస్అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్‌లు సమన్వయకర్తలుగా వ్యవహరించి పలు సూచనలు చేశారు. అనంతరం వెంటగిరి బీఈ మునిరవిచంద్రను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు.

## బారాషహీద్ దర్గాలో అర్థాంతరంగా ఆగిన పనులను పూర్తి చేయండి



**నెల్లూరుటౌన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని దర్గామిట్టలో వెలసియున్న ప్రముఖ బారాషహీద్ దర్గాలో అర్థాంతరంగా ఆగి ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని అఖిల పక్ష పార్టీల నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ బారాషహీద్ దర్గాకు కుల మతాలకతీతంగా ఏటా రొట్టెల పండుగ నిర్వహించడం జరుగుతుంది. అలాగే అభివృద్ధి కార్యక్రమాలు కూడా పార్టీలకతీతంగా జరిగే ఆనవాయితీ ఉందని, అయితే గతంలో అనేక ప్రభుత్వాలు పాలనలో ఉన్నప్పటికీ అభివృద్ధి పరంపర నిరంతరం కొనసాగుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఈ అభివృద్ధిలో భాగంగానే వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రూరల్ శాసనసభ్యులుగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అనేకమార్లు మైనార్టీ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్, ప్రిన్సిపల్ సెక్రటరీల దగ్గర తిరిగి తిరిగి రూ.15 కోట్లు అభివృద్ధి కొరకు అనుమతులు తీసుకురావడం జరిగిందన్నారు. రూ.7.5 కోట్లు మసీదు నిర్మాణం కొరకు, మరో రూ.7.5 కోట్లు దర్గా పరిసర ప్రాంతాల అభివృద్ధి కొరకు పోరాడి తీసుకునివచ్చినటువంటి ఘనత కోటంరెడ్డి శ్రీధంరెడ్డికే దక్కుతుందన్నారు. అధికార పార్టీ విధివిధానాలు నచ్చక శ్రీధర్‌రెడ్డి బయటకు వచ్చిన తరువాత అధికార పార్టీకి చెందిన వారు రూరల్ నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఈ పనులను పూర్తిగా నిలిపివేయడం జరిగిందని ఆరోపించారు. ఈ పనులపై కాంట్రాక్టర్లను ఆరా తీయగా చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేయడం జరిగిందన్నారు. దర్గా పరిసర ప్రాంతాలకు కేటాయించిన రూ.7.5 కోట్లలో దాదాపు రూ. 4 కోట్ల పనులు జరగగా మిగతా పనులు ఆపివేశారని, అదేవిధంగా మసీదు నిర్మాణానికి టెండరు పిలిచి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పనులు ప్రారంభించిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. ఇప్పటికైనా రూరల్ బాధ్యతలు చేపట్టిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి కళ్ళు తెరుచుకుని ఈ దర్గా పనులు ప్రారంభించాలని, లేని పక్షంలో అఖిలపక్షాలతో కలిసి ఈ బారాషహీద్ దర్గా పనుల కొరకు భారీ ఎత్తున నిరసనలు చేపడతామన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం ముస్లీంలను ఓటు బ్యాంకుగా వాడుకోవడమే తప్ప ముస్లీం మైనార్టీల అభివృద్ధి సంక్షేమంపై అబద్ధాలు చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి మైనుద్దీన్ అల్లావుద్దీన్, జనసేన నుంచి షబ్బీర్ కరీం ఇన్సాఫ్ అజీజ్, ఎంహెచ్‌పీఎస్ మౌలానా అజీజ్, ఆవాజ్ మీరబాయ్, టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి సాబీర్‌ఖాన్, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధులు హయాత్‌బాషా, ఆసిఫ్ పాషా, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి న్యమత్ బాయ్, నెల్లూరు పార్లమెంట్ మైనార్టీ ఉపాధ్యక్షుడు అల్లాభక్షు, టీడీపీ నాయకులు అబ్దుల్ రసఉఖాల్, రియాజ్ మస్తాన్ సుభానీ, సత్తాజ్ కమాలుద్దీన్, మౌలాలి, ఇలియాస్, మునాఫ్, బషీర్, జాబీర్ , గౌస్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## దారుణ హత్యకు గురైన వృద్ధురాలు



**వింజమూరు, అక్టోబర్10, ప్రభాతవార్త:** మండలంలోని గుండెమడకల బిసికాలనీలో సోమవారం సాయంత్రం ఒక వృద్ధురాలు దారుణ హత్యకు గురైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుండెమడకల బిసికాలనీకి చెందిన మల్లి ఆదిలక్ష్మమ్మ(70) ,కుమార్తె సుమతిపై అదే గ్రామానికి చెందిన ఆనాటి మనోజ్ కర్రతో దాడి చేయడంతో ఆదిలక్ష్మమ్మకు బలమైన రక్తగాయమైంది. సుమతికి కూడా చెయ్యి విరిగింది. ఈ విషయాన్ని గ్రామస్తులు 108కు సమాచారం ఇవ్వడంతో వారు వాహనంతో వింజమూరు సిహెచ్‌సికి తరలిస్తుండగా ఆదిలక్ష్మమ్మ మార్గ మధ్యంలో మృతి చెందిందని వైద్యులు ధృవీకరించాని ఎస్ఐ కోటిరెడ్డి తెలిపారు. మనోజ్ తండ్రి ఆదిలక్ష్మమ్మ కుమార్తె తో వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో మనోజ్ ఈదాడికి దిగాడని విచారణలో వెల్లడైందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## రహదారి భద్రత అందరి బాధ్యత

ఆత్మకూరు, అక్టోబర్10, ప్రభాతవార్త: పట్టణంలోని ఎస్ఆర్‌జెడి డిగ్రీ కళాశాల లో ఎంవిఐ అధికారి రాములు ఆధ్వర్యంలో రహదారి భద్రత అందరి బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, అతివేగం అత్యంత ప్రమాదకరమని , వాహనం నడుపుతున్న సమయంలో అజాగ్రత్తతో ఉండరాదని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. రహదారుల్లో ఎవరికైనా ప్రమాదం జరిగితే ఆమర్గంలో ప్రయాణిస్తున్న వారిని ఎవరినైనా అడిగి హాస్పిటల్లో చేర్పించాలన్నారు. అలాంటి వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా గుడ్‌సమ్మరీటంలో భాగంగా 5వేల రూపాయలు నగదు బహుమతి ప్రోత్సాహకంగా అందిస్తారన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, ఎంవిఐ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మష్కూర్‌బాబ గంధమహోత్సవం

**అనంతసాగరం, అక్టోబర్10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలో సోమవారం రాత్రి హజరత్ సయ్యద్ మష్కూర్‌బాబా 13వ గంధమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గంధమహోత్సవంలో భాగంగా గంధకలశాన్ని గ్రామోత్సవం నిర్వహించారు. మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దర్గాలోని స్వామివారి సమాధులకు గంధం పూసి భక్తులకు గంధాన్ని , ప్రసాదాన్ని పంచిపెట్టారు. అత్యంత వైభవంగా జరిగిన ఈకార్యక్రమంలో దర్గా పీఠాధిపతులు , గురువర్యులు హాజరత్ సయ్యద్‌షాసానిసాహెబ్ ఖిబ్ల, హాజరత్ సయ్యద్‌షా మజిద్ అలీషా ఖాదరి సాహెబ్, ప్రత్యేక ప్రార్థనలు దువా చేయడం జరిగింది. తెలుగు రాష్ట్రాల తో పాటు తమిళనాడు, మహా రాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, రాజ స్థాన్, ఇత ర రాష్ట్రాల నుండి భక్తులుభారీగా హాజరయ్యారు. వచ్చిన భక్తు లకు క్యానిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## అపోలోలో తక్కువ ఖర్చుతో స్క్రీనింగు పరీక్షలు




**నెల్లూరు అక్టోబర్ 10, ప్రభాతవార్త-వైద్యం** ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని అపోలో స్పెషాలిటీ ఆసుపత్రిలో రూ.5వేల విలువ చేసే 7రకాల మోకాలి సమస్యల స్క్రీనింగు పరీక్షలను రూ.999లకే చేస్తున్నట్లు ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ శ్రీరాంసతీష్, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ చీమల వివేకానందరెడ్డి, డాక్టర్ ఎం శశిధర్‌లు పేర్కొన్నారు. మంగళవారం ఆ ఆసుపత్రిలో ఏర్పాటు చేసి న విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మోకాలి సంబంధిత వ్యాధులకు తమ ఆసుపత్రిలో అధునాతన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ చికిత్సలను రోగులకు మరింత చేరువ చేసేందుకు ప్రపంచ ఆర్థరైటిస్ డే సందర్భంగా తక్కువ ధరలకే స్క్రీనింగు పరీక్షలు చేసే ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఈ పరీక్షలను నేటి నుండి ఈ నెలాఖరు వరకు మాత్రమే రూ.999లకే పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. ఇందులో భాగంగా డాక్టర్ కన్సల్టేషన్‌తోపాటు బిఎంఐ, యూరికెయాసిడ్, సిబిసి, ఆర్‌బిఎస్, క్రియాటినైన్, ఎక్స్‌రే రెండు మోకాళ్ళ పరీక్షలను నిర్వహిస్తామని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చరణ్, డాక్టర్ నవీన్‌లు పాల్గొన్నారు.

## చెవిలో పువ్వు నోట్లో వేలుతో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వినూత్న నిరసన



**నెల్లూరు అక్టోబర్ 9, ప్రభాతవార్త-వైద్యం** పచ్చి అబద్ధాల కోరు జగన్‌మోహన్‌రెడ్డిని చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంటులో ఎలాంటి అవినీతికి పాల్పడలేదని తేటతెల్లం అవుతున్నా ఇంకా కావాలనే లేనిపోని మాయమాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడని, వినేవాడు ఎర్రోడు అయితే చెప్పేవాడు జగన్ అని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం రూరల్ నియోజకవర్గంలోని 33వ డివిజనులో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపట్టిన సంఘీభావ సదస్సులో భారీగా మహిళలతో శ్రీధర్‌రెడ్డి చెవిలో పువ్వు, నోట్లో వేలు పెట్టుకుని వినూత్నరీతిలో నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుపై జగన్ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజాలు లేవని, రానున్న ఎన్నికల్లో ఆయన పార్టీ గెలుపుకోసం కావాలనే అరెస్టు చేయించి అవినీతి చేసినట్లు ప్రజలను నమ్మించాలని చూస్తున్నాడన్నారు. ఒక్కసారి అవకాశం ఇమ్మని అధికారంలోకి వచ్చిన జగన్ ఇప్పటికే రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించాడని, మరోసారి ఆయనకు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తే ఇక సామాన్యుడి కుటుంబ జీవనం అస్థవ్యస్తం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, హాజరత్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి సోపానం



**చేజర్ల, అక్టోబర్10, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి సోపానమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిపేర్కొన్నారు. చేజర్ల మండలం మడపల్లి లో మంగళవారం సాయంత్రం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి స్థానిక నాయకులు , ప్రనజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలోని అంకమ్మతల్లి , ఆంజనేయస్వామి ఆలయాల్లో విక్రమ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ప్రతి గడపకు వెళ్ళిన ఎమ్మెలే ఏయ విక్రమ్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా విక్రమ్‌ఱెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందజేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలతో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్నా మన్నారు. పల్లెలు సస్యశ్యామలంగా ఉంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందనా న్నరు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యలను పరిష్కరిచేందుకు కృషఱ చేస్తున్నా మన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరొక అవకాశం జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యేందుకు ఇవ్వాలని ప్రజలందరినీ కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పూనూరు రామ మనోహర్‌రెడ్డి, మడపల్లి ఎంపిటిసి సభ్యురాలు పూనూఉ భారతి, సొసైటీ అధ్యక్షులు వైసిపి సీనియర్ నాయకులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, ఎంపిపి తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, కొమ్మి సిద్దుల నాయుడు, వేలూరు తిరుపతినాయుడు, వసిపి నాయకులు, కార్యకర్తలు, రపజా ప్రతినిధులు, మండల అధికారులు, సచివాలయ అధికారులు , వాలంటీర్లు పాల్గొన్నారు.

## గర్భిణులకు జగనన్న పోషక ఆహారం పంపిణీ




**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 10, ప్రభాతవార్త** జగనన్న పోషకాహారం పథకం కింద మంగళవారం స్థానిక కోటమిట్ట ప్రాంతంలోని కరెంట్ ఆఫీసు ఎదురుగా అంగన్‌వాడీ స్కూల్లో గర్భిణులకు పోషక పదార్థాలను కార్పొరేటర్ కరిముల్లా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ కరిముల్లా మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పేదలకు అన్ని పథకాలు సకాలంలో అందుతున్నాయని వివరించారు. అదే విధంగా నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ మా డివిజన్‌లో ఏ సమస్య వచ్చినా అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరింపచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ హసీన, వైసీపీ కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




## ఓపెన్ కరాటే చాంపియన్ షిప్‌లో కోవూరు విద్యార్థి ప్రతిభ



**కోవూరు, అక్టోబర్10 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఎస్‌కే ముతహర్ ఇటీవల నెల్లూరులో నిర్వహించిన ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2023లో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకంతో పాటు రెండు కప్పులు సైతం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నరసింహామూర్తి మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేలా ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంకటసుబ్బమ్మలు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని, ఇందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## భూసేకరణ పనులు వేగవంతం చేయండి

**ఆత్మకూరు, అక్టోబర్10, ప్రభాతవార్త:** ఆత్మకూరు, ఉదయగిరి ఆగు, తాగునీటిని అందించే హైలెవల్ నిర్మాణంనుల్లో మర్రిపాడు మండలం పడమటినాయుడుపల్లి వద్ద చేపడుతున్న భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో భూసేకరణ విభాగం సర్వేయర్, డిప్యూటీ తహిసల్దార్లు ఆయా గ్రామాల రైతులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల రైతులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల గురించి అధికారులతో చర్చించారు. మర్రిపాడు మండల పడమటి నాయుడుపల్లి వద్ద భూసేకరణ పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అవసరమని అధికారులు సూచించడంతో వెంటనే జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సమస్యను వివరించారు. ఈనెల 23న జిల్లా కలెక్టర్‌తో జరిగే సమీక్షా సమావేశంలో భూసేకరణలో ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిని వివరించాలని 15రోజుల్లో పనుల వేగం పెరగాలని అధికారులను ఆదేశించారు. జరగనున్న సమీక్ష సమావేశంలో రావూరు, ఆత్మకూరులకు చెందిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు హాజరై పనుల పరోగతిని వివరించారు. సమస్యలేమైనా ఉంటే కలెక్టర్ దృష్టికి వస్తే వాటి పరిష్కారానికి సహకరిస్తామన్నారు. త్వరగా భూసేకరణ పనులు పూర్తి చేసి రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని హైలెవల్ కెనాల్ ఫేస్-1, ఫేస్-2 పనులు ఎలాంటి అంతరాయం లేకుండా పూర్తిచేయాలని ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతందన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసా



కొడవలూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త: పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసా ఇస్తుందని మాజీ మంత్రివర్యులు, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వెల్లడించారు. నెల్లూరు నగరంలోని వారి నివాసం నందు మంగళవారం కొడవలూరు మండలంలోని గండవరం గ్రామనికి చెందిన దుగ్గుమాటి తిరుమలరెడ్డి సతీమణీకి 3లక్షల 50వేల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి నిధి కింద మంజూరు చేసి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ వీరి చలపతిరావు, అడపాల మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రజా సేవకుడు జనసేనాని పవన్‌కళ్యాణ్

**నెల్లూరు, అక్టోబరు10 ప్రభాతవార్త-విద్య** విలాసవంతమైన జీవనాన్ని వదిలేని ప్రజా సేవ కోసం నిస్వార్థంగా రాజకీయల్లోకి వచ్చిన తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను రానున్న ఎన్నికలోల ప్రజలు ఆశీర్వదించాలని జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. మై ఫస్ట్‌ఓట్ ఫర్ జనసేన కార్యక్రమంలో భాగంగా 5 వరోజు మంగళవారం నగరంలోని స్థానిక ధనలక్ష్మీపురంలో 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గునుకుల మాటాడుతు పాలన చేతకాని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలన జాబ్ క్యాలెండర్ విడుదల కాలేదన్నారు. అనవసరపు, అర్థంలేని సంక్షేమాలను చేస్తూ రా ష్ట్రాన్ని దివాలా తీయించారని, దుయ్యబట్టారు. పాలన అంటే అప్పులు చేసి పప్పు బెల్లాలా పంచిపెట్టటం కాదన్నారు. అన్నీ వర్గాల ప్రజలు ఈ వైకాపా ప్రభుత్వ హయాం లో నానా ఇబ్బందులు పడుతున్నాయన్నారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఆంధ్రానేనని దీనిని కారణం పరిపాలన చేతకాని ముఖ్యమంత్రేనని ధ్వజమెత్తారు. విద్యార్థులకు చదువుకునేందుకు రాయితీలు లేవు, యువతకు ఉద్యోగాలు లేవు, కార్మికులు, కర్షకులకు ఉపాధి లేదు, ఇసుక అక్రమ రవానా, గ్రావెల్ కుంబ కోణాలు, తదితర వాటితో ప్రజలు విసిగిపోయారని, రానున్న ఎన్నికల్లో తమ నిస్వార్థంగా రాజకీయాల్లోకి వచ్చిన తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులు, యువత దేశ భవిష్యత్‌లో కీలకమని, వైకానా అహంకారానికి యువత వారి ఓటుహక్కుతో బుద్ది చెప్పా లన్నారు. 18 సంవత్సరాలు నిండియ యువత ఎవరైనా ఓటరుగా నామోదు చేసుకోదలచుకుంటే తమను సంప్రదించాలని కోరారు. నాయకులు ప్రశాంత్‌గౌడ్, బన్నీ, కేశవ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో టైరు సంరక్షణ పక్షోత్సవాలు



**నెల్లూరు, అక్టోబరు10 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక ఆర్టీసీ ప్రధానబస్టాండ్‌లోని 1డిపో గ్యారేజ్‌లో మంగళవారం రీజియన్ పరిధిలోని 7 డిపోలకు సంభందించిన టైరు పక్షోత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆర్టీసీ ఈడీ ఆదామ్‌సాహెబ్ పాల్గొని మాట్లాడారు. సంస్థలోని వాహనాలకు క్రమం తప్పకుండా సర్వీసులు చేయటం ద్వారా వాటి కాలపరిమితి పెరుగుతుందని, టైరు అరుగుదల కూడా తగ్గుతుందన్నారు. సంస్థ అభివృద్ధి కోసం కార్మికులు, అధికారులు అంకితభావంతో పనిచే య్యాలన్నారు. సంస్థ రీజనల్ మేనేజర్ పివి.శేషయ్య, 1డిపో మేనేజర్ మురళీకృష్ణ, సిఎంఈ వర్క్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీలో పదోన్నతులు



**నెల్లూరు అర్భన్, అక్టోబరు 10, ప్రభాతవార్త** జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న హరిహరరెడ్డి సీనియర్ సహాయకులుగా పదోన్నతిపై మండల ప్రజాపరిషత్ కార్యాలయం నాయుడుపేటకు పోయారు. పదోన్నతి ఉత్తర్వులు అందజేసి జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జడ్పీ సీఈఓ భూపతి చిరంజీవి చేతుల మీదుగా ఉత్తర్వులు అందజేశారు. పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య, భోగ్యం రమేష్‌బాబు, ఏ.శైలజ, మౌనిక, అనిల్, భీమ్ రెడ్డి, మహభాష తదితరులు పాల్గొన్నారు.